మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి


సోమవారం 27 మే 2024 పేజీలు 8



- క్రాస్ ఓట్లపై కమలం
- సైలెంట్ ఓట్లపై కాంగ్రెస్
- ఫలితాల వరకు రాజకీయ స్థబ్దత



# ఎవరి ఆశలు వారివే




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్ :** మహబూబ్‌నగర్ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రధానంగా పోటీ పడ్డాయి. వీరికి తోడు బిఆర్ఎస్ పార్టీ కూడా తమ అభ్యర్థిని నిలబెట్టి ఓట్లను చీల్చే ప్రయత్నం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోంత జిల్లా కావడంతో మహబూబ్‌నగర్ ఎంపి స్థానంపై అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. దక్షిణ తెలంగాణలో బిజెపిని బలోపేతం చేసినందుకు ఆ పార్టీ నేతలు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఏ కార్యక్రమం చేపట్టిన మహబూబ్‌నగర్ సెంటిమెంట్‌గా పార్టీ కార్యచరణ రూపోందిస్తుంది. అయితే దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీ హవా కొనసాగుతుండడంతో ఖచ్చితంగా మహబూబ్‌నగర్ స్థానం బిజెపి గెలుస్తుందని గట్టి నమ్మకంతో ఆ పార్టీ ఎన్నికల ఫలితాలపై గంపెడాశలు పెట్టుకుంది. ముఖ్యంగా బిజెపికి క్యాడర్ ఉన్న నారాయణపేట, మక్తల్, మహబూబ్‌నగర్, దేవరకద్ర నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున క్రాస్ ఓటింగ్ జరిగినందున ఈ ఎంపి ఎన్నికల్లో లక్షపైన మెజారిటీతో గెలిచి తీరుతామని బిజెపి అభ్యర్థి డి.కె.అరుణ ధీమాతో ఉన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ లోపాయి కారికంగా బిఆర్ఎస్‌ను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్‌కు ఓట్లు వేయించిన మాదిరిగా ఈసారి ఎమ్మెల్యేలు ఉన్నప్పటికినీ ఎంపి విషయాని వస్తే తనకు గట్టిగా మద్దతు పలకాలని డి.కె.అరుణ అన్ని నియోజకవర్గాలలో సమాలోచనలు జరిపారు. పోలింగ్ ముగిసిన తరువాత ఓటింగ్ సరళిని గమనించిన కమలనాథులు మహబూబ్‌నగర్ స్థానం బిజెపి వశం కానుందని విశ్వసిస్తున్నారు. బిజెపికి ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా ఎంపి ఎన్నికల్లో విజయం తమదే అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండటంతో పాటు ఇక్కడ అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు. సీఎం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో భారీ మెజార్టీ ఇస్తామని వాగ్దానం చేశారు. ముఖ్యంగా మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన ఓట్లతో పాటు బిసి ముదిరాజ్ ఓట్ల పైన నమ్మకంతో ఉన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక మంత్రి పదవి ముదిరాజ్ సామాజిక వర్గానికి కేటాయిస్తామని సీఎం హామీ ఇవ్వడం ద్వారా ముదిరాజ్‌లు కాంగ్రెస్‌వైపు మొగ్గుచూపించారని ప్రచారం జరుగుతోంది. అయితే కాంగ్రెస్ పార్టీకి పట్టు ఉన్న నియోజకవర్గాలతో పాటు క్యాడర్ బలంగా ఉన్న చోట సైలెంట్ ఓట్లు పెద్దఎత్తున పోల్ అయినట్లు ఇవి కాంగ్రెస్‌కు అనుకూలంగా ఫలితాలు వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయ పడుతున్నారు. పదేండ్లు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ పార్టీ తరపున కూడా సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి పోటీ చేయడం ద్వారా బిఆర్ఎస్ ఓట్లు చీలిక ఎవరి కొంప ముంచుతాయో అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఎన్నికల పోలింగ్ తరువాత ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన అభ్యర్థులు ఇప్పుడు నేరుగా ఫలితాల పైనే దృష్టి సారించడంతో మహబూబ్‌నగర్ జిల్లాలో రాజకీయ స్థబ్దత నెలకొంది.

- కర్ణాటక నుండి భారీగా రవాణా
- చూసీచూడనట్లు యంత్రాంగం

## యథేచ్ఛగా

# గుట్కా వ్యాపారం




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో నిషేధిత గుట్కా వ్యాపారం యథేచ్ఛగా సాగుతున్నది. ఇటు ఆంధ్రా, అటు కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు జిల్లా కావడంతో గుట్కా అక్రమ రవాణా సులభంగా మారింది. కర్ణాటక, మహారాష్ట్రలో వీటిపై నిషేధం లేకపోవడంతో గుట్టుగా తీసుకొచ్చి దర్జాగా వ్యాపారం చేస్తున్నారు. గుట్కాకు అలవాటుపడిన వ్యక్తులు ఎన్ని డబ్బులైనా చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారస్తులు ఒక్కో ప్యాకెట్ పై మూడింతలు అధిక ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతి వారం రూ.లక్షల గుట్కా జిల్లాకు వచ్చి చేరుతుంది. ప్రభుత్వం వీటి విక్రయాలను నిషేధించినా.. అక్రమార్కులు మాత్రం లెక్కచేయడం లేదు. నడిగడ్డ కేంద్రంగా కేటుగాళ్లతో కలిసి ఏపీ, తెలంగాణకు చెందిన అక్రమార్కులు కీలకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో పోలీసులు గుట్కా ప్యాకేటాను పట్టుకుని కేసులు నమోదు చేశారు. కానీ అధిక లాభాలకు అలవాటు పడిన అక్రమార్కులు ఇవేమీ పట్టించుకోవడం లేదు. దీంతో జిల్లాలో గుట్కా, కైనీ అక్రమ రవాణా, అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.



***తనిఖీలు కరువు..*** రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన బల్గెర, నందిన్నె అలంపూర్, పంచలింగాల చెక్‌పోస్టుల వద్ద పూర్తిస్థాయిలో తనిఖీ లేకపోవడంతో జిల్లామీదుగా ఇతర రాష్ట్రాలకు తరలింపు సాగుతున్నది. రాయచూరు నుండి సరుకు కొనుగోలు

మిగతా 2లో

# గాలివానతో నాగర్‌కర్నూల్ అతలాకుతలం...

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా గాలి వానతో పిడుగుపాటుకు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పరిస్థితి అతలాకుతలంగా మారింది నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని బిజినపల్లి, తెలకపల్లి మండలాలలో పిడుగుపాటుకు ఇద్దరు వ్యక్తులు చనిపోగా తాడూరు మండలంలో కోళ్ల షెడ్డు కూలి నలుగురు దుర్మరణం పాలయ్యారు .కల్వకుర్తి నియోజకవర్గం లో పిడుగుపాటుకు ఒక ఆవు మృతి చెందింది. గాలివానకు పలుచోట్ల చెట్లు విరిగిపడి రాకపోకలకు అంతరాయం కలిగింది.

మిగతా 2లో

## కోళ్ల షెడ్డు గోడకూలి నలుగురు మృతి

- ఆరు మందికి గాయాలు - తాడూరులో ఘటన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు










***నలుగురి దుర్మరణం...*** ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి ఓ కోళ్ల ఫామ్ ప్రహరీ గోడ కూలి నలుగురు మృతి చెందిన సంఘటన తాడూరు మండలంలోని ఇంద్రకల్ శివారులో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాడూరు మండల కేంద్రానికి చెందిన మల్లేష్ కు సంబంధించిన కోళ్ల షెడ్డు నిర్మాణం ఇంద్రకల్ శివారులో కొనసాగుతుంది. ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం రావడంతో కోళ్ల షెడ్డు కూడా కూలి నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులలో కోళ్ల షెడ్డు ఓనర్ మల్లేష్ తో పాటు ఆయన కూతురు , నాగర్ కర్నూల్ నుండి వచ్చిన మరో ఇద్దరు కూలీలు ఉన్నారు. కాగా అక్కడే ఉన్న మరో ఆరు మంది కూలీలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం నాగర్ కర్నూల్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు తీవ్ర గాయాలైనప్పటికీ ఎలాంటి ప్రాణహాని లేదని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# గాలివాన బీభత్సం

## - నేల కూలిన వృక్షాలు విద్యుత్ స్తంభాలు
## - అంధకారంలో గ్రామాలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండలంలో ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన గాలివాన బీభత్సం సృష్టించింది. వీచిన తీవ్రగాలులకు గ్రామాలతోపాటు వ్యవసాయ పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరా పూర్తి గా నిలిచిపోయి గ్రామాలన్నీ అంధకారంలోకి వెళ్లిపోయాయి. కోటాల గడ్డ సమీపంలో ప్రధాన రహదారిపై చెట్టు విరిగిపడి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. మహదేవన్ పేట గ్రామంలో పాఠశాల కాంపౌండ్ వాల్ పై చెట్టు విరిగిపడి కాంపౌండ్ వాల్ కూలిపోయింది. మండల కేంద్రంలోని శివారు ప్రాంతాల్లో వేసుకొని ఉన్న రేకుల చెట్లు ఈదురుగాళ్లకు నెలకొరిగాయి. మండలంలో 31. 5 మిల్లీలీటర్ల వర్షపాతం కురవడంతో గతంలో కురిసిన వర్షాలకు తోడు ఈ వర్షం అన్నదాతలకు ఊరట కల్పించింది. కొన్ని గ్రామాల్లో సోమవారం విత్తనాలు విత్తేందుకు రైతన్నలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# పిడుగుపాటుకు బాలుడు మృతి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి పిడుగు పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది గ్రామస్తులు కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన దండు లక్ష్మణ్(12) అనే బాలుడు ఆదివారం తన తండ్రి వెంకటయ్యతో కలిసి మేకలు మేపడానికి వ్యవసాయ పొలానికి వెళ్లాడని సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమై పిడుగు పడి బాలుడు లక్ష్మణ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. కళ్ళ ముందరే కుమారుడు పిడుగు పడి చనిపోవడంతో తండ్రితో పాటు కుటుంబ సభ్యుల రోదనలు ఆకాశాన్నంటాయి. బాలుడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు. బాలుని మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి

# ఉరుముల మెరుపులతో వర్షం తడిసి ముద్దయిన వరి పంట



**అమ్రాబాద్ మేజర్ న్యూస్.** ఈరోజు సాయంత్రము ఐదు గంటలకు గాలి ఉరుములు మెరుపులతో వర్షం 40 నిమిషాల పాటు కురిసింది ఈ వర్షానికి ఏమి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన నిరంజన్.అనే రైతు రైస్ మిల్లు దగ్గర వడ్లను ఆరపోయెగా అవి తడిసి అయినవి మిల్లు దగ్గర ప్లాట్ఫారంసు సరిగ్గా లేకపోవడమే దీనికి కారణం అని ఆయన విలపిస్తున్నాడుఇలాంటి పరిస్థితి ఎవరికి రాకూడదు నేను కష్టపడి పండించిన పంట రైస్ మిల్లు దగ్గర ప్లాట్ఫారం లేకపోవడమే దీనికి కారణం అంటున్నాడు

# గ్రంథాలయ సమస్యలను పరిష్కరించాలి

## - జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్




**తెలకపల్లి మేజర్న్యూస్:** మండలకేంద్రంలోని శాఖా గ్రంథాలయంలోని సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చేరుకున్న వారు శాఖ గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయం భవనము శిథిలావస్థకు చేరిపోయి కూలిపోయే ప్రమాదం ఉందని వెంటనే డిస్మెంటల్ చేసి కొత్త భవనం నిర్మించాల్సిన అవసరం ఉందని అంతవరకు ప్రత్యామ్నాయ భవనాన్ని ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేయాలని కోరారు.ఎంతోమంది నిరుద్యోగ యువతి యువకులు శాఖ గ్రంథాలయంలో చదువుకుంటూ ఉద్యోగ నోటిఫికేషన్ లకు సిద్ధమవుతున్నారని వారికి తగినట్టుగా సబ్జెక్టుల వారిగా గ్రంథాలు లేకపోవడం మరియు పోటీ పరీక్షలకు అవసరమగు నెలవారి మ్యాగజైన్స్, ఇతర మెటీరియల్ గ్రంథాలయంలో లేకపోవడం లోటుగా ఉందని దీన్ని గ్రంథాలయ సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహేష్ విజయ్ గౌడు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# జూన్10న ఉపాధి హామీ రక్షణకై రాష్ట్ర సదస్సు



**పాలమూరు మేజర్న్యూస్:** ఉపాధి హామీ రక్షణకై జూన్10న రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్టు తెలంగాణ వ్యసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు తెలిపారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సదస్సు కరపత్రాలు ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలే జగన్, కడియాల మోహన్ తో కలిసి విడుదల చేశారు. ఉపాధి హామీ రక్షణకై జరిగే రాష్ట్ర సదస్సులో ముఖ్య అతిథులుగా గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క,రాజ్యసభ సభ్యులు (ఎంపీ) శివదాసన్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి నాగయ్య ఆర్ వెంకట్రాములు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు, సహాయ కార్యదర్శి బాజుల పాండు, నాయకులు జంగయ్య దున్న,ఖాదర్ పాల్గొన్నారు

# దేవాలయానికి విరాళం అందజేత



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** బొడ్రాయి పండుగను పురస్కరించుకొని మిడ్జిల్ మండల కేంద్రంలో ఆదివారం చండీయాగం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని మొదటి రోజు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మిడ్జిల్ గ్రామానికి చెందిన ఎన్నారై ఎలుగొండ జయప్రకాశ్ రెడ్డి. రాజీవరెడ్డి బొడ్రాయి పండుగ కార్యక్రమానికి ఒక లక్ష యాభై వేల చెక్కును గ్రామ పెద్దలకు దేవాలయంలో అందజేశారు గ్రామంలో ఏ కార్యక్రమం నిర్వహించిన జయప్రకాశ్ రెడ్డి విదేశాలలో ఉన్న గ్రామం పై ఉన్న మమకారంతో ప్రతి ఒక్క సేవా కార్యక్రమానికి విరాళాన్ని అందజేస్తారు గ్రామంలోని పెద్దలు చేస్తున్న సేవా కార్యక్రమాలకు గ్రామ ప్రజలు కొనియాడారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎడ్ల శంకర్ గ్రామ పెద్దలు అల్వాల్ రెడ్డి బాల్ రెడ్డి శ్రీనివాసరెడ్డి వెంకటరెడ్డి మహమ్మద్ గౌస్ వెంకటయ్య మామిడి మాడ అశోక్ వెంకటేష్ మామిడి భాస్కర్ కరుణాకర్ రెడ్డి కోట్ల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు

# యథేచ్ఛగా గుట్కా వ్యాపారం

(మొదటిపేజీ తరువాయి)

చేసి గుట్టుగా కార్లు, ఆటోలు, బైక్‌లపై తరలిస్తుంటారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యాపారులే సూత్రదారులుగా వ్యవహరిస్తున్నారు. పోలీసులు, టాస్క్‌ఫోర్స్ విభాగం అధికారులకు ఈ తతంగం అంతా తెలిసినా.. మాములుగా తీసుకుంటున్నట్లు సమాచారం. తాజాగా గత రెండు రోజుల క్రితం ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి గుట్కాపై నిషేధం విధించారు. మరి జిల్లాలో ఎంత వరకు అమలు అవుతుందో.. అధికారులు ఏమేర చర్యలు తీసుకుంటారో వేచి చూడలి మరి.

## అదుపు తప్పి చెర్వు కాల్వలోకి దూసుకెళ్లిన బొలెరో

### - మానవత్వం చాటుకున్న మాజీ ఎంపీపీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లొకిరేవు - లింగంపల్లి గ్రామాల మధ్యలో చెర్వు కాల్వ లో అదుపు తప్పి కాల్వ లో పడ్డ బొలేరో వాహనం అక్కడే వెళు న్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్ స్థానికులు శ్యాంసుందర్ రెడ్డి ఏకాంబరం వారికి సాయం చేసి వాహనాన్ని జేసీబి సహాయంతో బయటకు తీసారు.బొలోరా వాహనం మండలంలోని హాజీలాపూర్ గ్రామానికి చెందిన ఆంజనేయులు టీఎస్06యుఈ1510 గల వాహనం రామసింగ్ తండా వాళ్ళు వాహనం కిరాయి వాహనాంల్లో రంగా రెడ్డి జిల్లా నందిగామ సమీపంలో గల మైసమ్మ దేవాలయానికి వెళ్తుండగా వాహనం అదుపు తప్పి కాల్వ ల్లో పడింది.ప్రమాదంలో కొందరు స్వల్ప గాయలతో బయటపడ్డారు.

## డోలరోహన కార్యక్రమంలో పాల్గొన మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం బలుసుపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ శంకర్ మనుమడు డోలరోహన కార్యక్రమంలో పాల్గొన.దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్ రెడ్డి.అనంతరం చిన్నారిని బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆశీర్వదించరు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిస్టిక్ స్పోర్ట్స్‌లో ద్వితీయ బహుమతి విజేతగా శివకుమార్



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** అడ్డాకుల మండలంలోని రాచాల గ్రామానికి చెందిన వాకిటి శాంతయ్య, వాకిటి సంతోష దంపతుల కుమారుడు వాకిటి శివకుమార్ రంగారెడ్డి జిల్లాలోని ఒలంపిక్ సమ్మర్ అకేషన్‌లో ద్వితీయ బహుమతి సిల్వర్ క్రైన్ విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా శివకుమార్‌కి గ్రామస్తులు మరియు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** ఉమ్మడి చిన్నచింత కుంట మండలం అప్పంపల్లి గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995. 96 .బ్యాచ్ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు ఒకచోట విద్యను అభ్యసించి వివిధ రంగాలలో స్థిరపడి ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకచోట చేరి ఆనాటి గుర్తులు నెమరు వేసుకున్నారు అనంతరం ఆనాటి గురువులకు శాలువాలు పూలదండలతో సత్కరించారు ఆనాటి విద్యార్థులకు పాఠ్యాంశములు బోధించిన గురువులు వెంకటన్న సాయిలు రాఘవరెడ్డి నజీర్ అహ్మద్ బత్తుల బాలరాజ్ భాస్కర్ వీరేశం సిద్దేశ్వర్ మరియు విద్యార్థులు నరేష్ గౌడ్ బాలేష్ .రామకృష్ణారెడ్డిశివ రాములు. భగవాన్ నర్సింలు శ్రీనివాసులు ధర్మారెడ్డి మంజు భార్గవి కే మంజుల ఎస్. రమేష్. శారద. వెంకటేశ్వరమ్మ. అరుణ. జ్యోతి. మిత్ర వింద. దేవి . రఘురాం రెడ్డి లక్ష్మారెడ్డి అనంతరెడ్డి.భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు

# నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్

### - చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య







**లింగాల,మేజర్ న్యూస్:** స్నేహితులతో కలిసి సరదాగా మొదలైన ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ వ్యసనంగా మారి నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. ఆన్లైన్ గేమ్స్ లో లక్షల్లో డబ్బులు బెట్టింగ్ పెట్టి అప్పుల పాలై ఒక యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కలకలం రేపింది. మండల పరిధిలోని కొత్త కుంటపల్లి గ్రామ శివారులో గల సొంత మామిడి తోటలో చెట్టుకు ఉరి వేసుకుని వేసుకొని శషాంక్(35) ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం జరిగింది. ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం చెన్నంపల్లి మాజీ సర్పంచ్ వనజ, విష్ణువర్ధన్ రెడ్డి దంపతుల కుమారుడైన శశాంక్ హైదరాబాదులో తన భార్య తో కలసి అద్దె ఇంట్లో ఉంటూ చార్టర్డ్ అకౌంటెంట్ కోర్స్ చదువుతున్నాడు. గత కొన్ని నెలలుగా స్నేహితుల ద్వారా పరిచయమైన ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ నందు లక్షల రూపాయలు పెట్టి నష్టపోవడంతో అప్పుల పాలయ్యాడు. ఇంట్లో చెప్పలేక బయట అప్పులు పెరిగిపోయి మనోవేధనకు గురౌతూ బెట్టింగ్ ద్వారా పోగొట్టుకున్న డబ్బులను తిరిగి అక్కడ్నే పొందాలని భావించి నిండా అప్పుల్లో మునిగిపోయాడు. అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన శశాంక్ శనివారం రాత్రి హైదరాబాదు నుండి ద్విచక్ర వాహనం పై బయలుదేరి ఆదివారం తెల్లవారుజామున మండల పరిధిలోని కొత్తకుంటపల్లి లోని తమ మామిడి తోట కు చేరుకొన్నాడు.అతను క్షనికమైన ఆవేశంలో చెట్టు కు ఉరివెసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు.రోజు వారి మాదిరిగానే మామిడి తోట వద్ద కు వెల్లిన విష్ణు వర్దన్ రెడ్డి తన కొడుకు చెట్టు కు ఉరి వేసుకొని మృతి చెంది వేలాడుతూ కనిపించాడు. సంఘటన స్థలానికి పోలీసులు వెల్లి పంచనామ నిర్వహించారు. మృతునికి రెండేళ్ల క్రితం వివాహం జరుగగా సంతానం కలుగలేదు. విద్యావంతుడైన తమ కొడుకు బెట్టింగ్ పాల్పడుతున్నట్లు తమకు తెలియదని,అప్పు చేశానని తమతో చెప్పి ఉంటే తమకున్న ఆస్తి అంత అమ్మి అప్పులు తీర్చే వాళ్లమని తమ ఏకైక కుమారుని పార్థివ దేహం వద్ద ఆ తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల రోదనలు అందరిని కలచివేసింది. మృతుని తండ్రి విష్ణువర్ధన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు .

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. మంగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం తాము విద్యను అభ్యసించిన పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు చంద్రశేఖర్ రెడ్డి కృష్ణయ్య దామోదర్ రెడ్డి వెంకటేశ్వర్లు దశరత్ నాయక్ వరలక్ష్మి కొండమ్మ లకు శాలువతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొంది. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు.విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారుసుమారు 20 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సంతోషంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేద్దామంటూ తోటి విద్యార్థులకు ఉపయోగపడతా మంటూ తీర్మానాలు చేసుకున్నారు. పలువురు గురువులు మాట్లాడుతూ తమ ఆత్మీయ నేస్తాలకు ఏదైనా ఆపద వచ్చిందంటే, కష్టాల కడలిలో కూరుకు పోయారు అంటే, ముందువెనుకలు ఆలోచించకుండా మేమున్నామని భరోసా ఇచ్చే మిత్రులు దొరకడం నిజంగా అదృష్టం గా భావించవచ్చు అని చెప్పారు .ఒక రకంగా చెప్పాలంటే ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అపురూపమైన కలయికగా చెప్పవచ్చు అని ఎంత ఎత్తుకు ఎదిగినా చిన్ననాటి మిత్రులు ముందు ఎదుగుదల కనిపించదు అని వివరించారు ఇలాంటి కార్యక్రమాలను అందరూ తప్పనిసరిగా స్వాగతించాలి, అభినందించాలి. భావితరాలకు స్ఫూర్తిగా ఆదర్శంగా నిలవాలి అన్నారు .ఒకరికొకరు తోడుగా ఉన్నామనే సందేశం సభ్య సమాజానికి అందించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సులో భాగస్వాములవ్వాలి

### - ఘనంగా ఆత్మీయ సమ్మేళనం - జ్ఞాపకాలను నెమరేసుకున్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు



**మదనాపురం, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సులో భాగస్వాములు అవ్వాలని పూర్వ ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో ఆదివారం 2003-2004 సంవత్సర పదవ తరగతి విద్యార్థులుఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు నాడు పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాల పట్ల నెమరు వేసుకుంటూ వృత్తిలో స్థిరపడ్డ అంశాలపై వివరించా రు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలన్నారు. ఎవరూ అధైర్య పడకుండా చేపడుతున్న వృత్తిని నమ్మకంగా కొనసాగిస్తూ మంచి స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. నాడు పాఠశాలలో చదువుకొని కలిసి ఉన్నట్టుగానే ఎప్పటికీ అలాగే ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కరుణాకర్, మాణిక్య ప్రభు, బస్వరాజ్, హుస్సేన్ రెడ్డి, ఖాజన్ గౌడ్, కృష్ణయ్య, నిస్సార్, నిర్మల, సరిత, రాధిక, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల సమయం మార్పు హర్షణీయం : ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షుడు ఫారూక్ హుస్సేన్

**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రాథమిక,ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రారంభసమయాన్నిఉదయం 9 గంటలకి మార్పులు చేస్తూప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమర్థనీయమని తెలంగాణ ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా చేసిన ఈ నిర్ణయాన్నిప్రజా ప్రభుత్వం యధాతతంగా మార్పు చేయడం వల్లగ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయుల ప్రయోజనాల కోసం సమయం మార్పు కోసం కృషి చేస్తామని కొన్ని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొనడం సమంజసం కాదని తెలిపారు. విషయం పై ఉపాధ్యాయులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు.

## వర్ష భీభత్సం నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు, కూలిన రేకుల ఇల్లు



**నవాబ్ పేట మేజర్ న్యూస్:** ఆకస్మాత్తుగా వచ్చిన భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి మండలం పరిధిలోని కొల్లూరు గ్రామంలో విద్యుత్ స్తంభం విరిగి ట్రాన్స్ఫార్మర్ పై పడింది. ఇప్పటూర్ గ్రామంలో విద్యుత్ స్తంభాలు, భారీ చెట్లు నేలకు వరిగాయి. ట్రాక్టర్ ద్విచక్ర వాహనంపై భారీ చెట్లు పడి వాహనాలు ధ్వంసం అయ్యాయి అక్కడక్కడ రైతుల పండించిన పంటలు తడిసిపోయి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈదురు గాలులతో కూడిన వర్షానికి, ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు పలు సూచనలు చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యంగంపల్లి గ్రామానికి చెందిన పోలందాసు శ్రీరాములు అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణ సాయంగా 50 కేజీల బియ్యం, మూడువేల నగదును తన అనుచరుల ద్వారా అందజేశారు, నియోజవర్గంలోని పేదవాళ్లకు ఏ ఆపద వచ్చిన తన వంతుగా ఆర్థిక సాయం అందిస్తూ ఆదుకుంటున్నారని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు కుడుముల శ్రీనివాస్ రెడ్డి, గుర్రాల తిరుపతిరెడ్డి, కిరణ్, గుర్రాల కిషోర్ రెడ్డి, బండాల్ల శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి, రవి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సంగాల రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కౌకుంట్ల మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డిని సాల్వతో ఘనంగా సన్మానించి, గజమాల పూలతో, కేక్ కట్ చేసి, జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడుగుల రాజేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, బీజేవైఎం రాఘవేందర్,అనిల్ యాదవ్, వేణు రెడ్డి, తమ్మలి వెంకటయ్య, వడ్ల బాలరాజ్, శివ చారి, శ్రీనివాసులు,రాజోలి హరి, శివ, పాల్గొన్నారు.

# సమస్త మానవాళీ భగీరథుడికి రుణపడి ఉండాలి

### - బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సమస్త మానవాళీ భగీరథ మహర్షి కి రుణపడి ఉండాలని బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి తాలూకా సగర సంఘం ఆధ్వర్యంలో ఈనెల 30న తలపెట్టిన మహారుద్ర హెూమం ఈకార్యక్రమానికి పదివేల రూపాయల విరాళం అందించారు, ఈసంధర్భంగా రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ భగీరథ మహర్షి తన జీవితాన్ని పణంగా పెట్టి పరమ పవిత్రమైన గంగా మాతను తన కఠోర సాధనతో భువిమీదకు తీసుకొచ్చి కోట్లాది ప్రాణులను కాపాడిన దేవుడిగా వర్ణించారు, సగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహారుద్ర హెూమం వలన హైందవ ధర్మానికి మంచి జరుగుతుందని ప్రజలు సుఖశాంతులతో ఉంటారన్నారు, ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు సగర సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నరెడ్ల శేఖర్ రెడ్డి, సగర సంఘ నాయకులు పడకంటి వివేకానంద, వావిలాల భీమయ్య, వేముల చిరంజీవి, శేగూరి దుర్గయ్య, పడకంటి రాజు, యాదగిరి, హరికృష్ణ, సురేష్, నరేష్, తదితరులు ఉన్నారు.

# వడ్లకు ఐదు వందల బోనస్ ఇవ్వాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్థం పర్వతాలు




**కల్వకుర్తి మేజర్ న్యూస్.** వడ్లకు ఐదు వందల బోనస్ ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్థం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో రెవిన్యూ డివిజన్ జనరల్ బాడీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి, ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశంలో వర్థం పర్వతాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేవలం సన్న వడ్లకు మాత్రమే ఐదు వందల బోనస్ ఇస్తానని చెప్పడం రైతాంగాన్ని గందరగోళ పరుస్తుందన్నారు, అన్ని రకాల వడ్లకు క్వింటాల్ కు ఐదు వందల బోనస్ ఇవ్వాలని పర్వతాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, రైతంగం గందరగోళానికి గురికాకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి వడ్లు పండించే రైతులందరికీ ఒకే రకమైన బోనస్ చెల్లించే విధంగా చూడాలన్నారు, లేనిపక్షంలో రైతులతో కలిసి ఉద్యమాలు నిర్వహించాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, జిల్లా నాయకులు ఏపీ మల్లయ్య, బాల్ రెడ్డి, బాలస్వామి, అశోక్, కే, వెంకటేశ్వర్లు, జగన్ తదితరులు ఉన్నారు.

# నల్లమల్ల లోరెండు వైన్స్‌లలో దొంగల భీభత్సం

### - సుమారు లక్షన్నర సొమ్ము, మద్యం మాయం




**అమ్రాబాద్, మేజర్ న్యూస్:** అమ్రాబాద్ మండల పరిధిలోని తుర్కపల్లి, మన్ననూర్ వైన్స్ లలో శనివారం అర్ధరాత్రి దొంగలు భీభత్సం సృష్టించారు. వైన్స్ నిర్వాహకులు శ్రీరామ్, మహేందర్ గౌడ్ వివరాల ప్రకారం... మన్ననూర్ వైన్స్ వద్ద రాత్రి సుమారు 11.20 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు రేకులను తొలగించి వైన్స్ లోకి దిగారు. క్యాష్ కౌంటర్ లో ఉన్న 90 వేల రూ. నగదు, మద్యం బాటిళ్లు, అలాగే తుర్కపల్లి సమీపంలోని వైన్స్ రేకులను తొలగించి సుమారు 60 వేల రూ. నగదు, మద్యం దొంగిలించినట్లు తెలిపారు. సీసీ కెమెరాలలో ఈ దొంగతనం రికార్డాయినట్లు పేర్కొన్నా రు. ఈ విషయంపై అమ్రాబాద్ ఎస్సై కి పిర్యాదు చేసినట్లు తెలిపారు. క్లూస్ టీమ్ తో దర్యాప్తు – ఎస్సై రమేష్ మన్ననూర్, తుర్కపల్లి వైన్స్ లలో శనివారం రాత్రి దొంగలు పడ్డట్లు నిర్వాహకులు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి క్లూస్ టీమ్ తో దర్యాప్తు జరిపనున్నాము.

# మైనారిటీ హాస్టల్ ఏర్పాటుకు కృషి - అమ్రాబాద్ జడ్పీటిసి అనురాధ





**అమ్రాబాద్, మేజర్‌న్యూస్ :** మైనార్టీలు విద్యావకాశాలు మెండుగా అందిపుచ్చుకోవాలని మైనార్టీ హాస్టల్ ఏర్పాటుకు కృషి చేస్తామని జెడ్పీటీసీ చిక్కుడు అనురాధ సూచించారు. ఆదివారం అమ్రాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉర్దూ బాషా పరిరక్షణ మరియు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లీం మైనార్టీలు ఉన్నత విద్యకు కృషి చేయాలని, ఆడపిల్లలను ప్రోత్సహించాలని ఆమెకోరారు. చదువుతోనే ఉన్నత విలువలు అందుతాయని ఉర్దూ స్కూల్ లో చదివిన ఎందరో ఉన్నత స్థాయిలో ఉన్నారని ఆమె సూచించారు. నల్లమల ప్రాంత ముస్లీం మైనార్టీలు విద్యావకాశాలు అందేందుకు ఉమ్మడి మండల పరిధిలో మైనార్టీ గురుకులం ఏర్పాటుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాస్, మైనార్టీ పెద్దలు దస్తగిరి, హిదాయత్, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

# కొన్ని శతాబ్దాల చరిత్రకు సజీవ సాక్ష్యం

# జటప్రోలు కోట





**11వ శతాబ్దంలో కొల్లాపూర్ ప్రాంతానికి వచ్చి సురభి రాజులు పాత జటప్రోలు కేంద్రంగా చేసుకొని పరిపాలన సాగించారు. ప్రస్తుతం ఈ ప్రాంతం నీటి ముంపునకు గురైంది 1983లో శ్రీశైలం డ్యాం నిర్మాణంతో కృష్ణ బ్యాక్ వాటర్ లో మునిగిపోయిన ఈ పురాతన కోట వేసవికాలం నీటిమట్టం తగ్గాక మళ్ళీ దర్శనమిస్తుంది.**

**పెంట్లవెల్లి, మేజర్ న్యూస్:** పెంట్లవెల్లి మండల కేంద్రంలో జటప్రోలు గ్రామంలోని జటప్రోలు సంస్థ స్థానాన్ని కేంద్రంగా చేసుకొని దశాబ్దాల కాలం పాటు కొల్లాపూర్ ప్రాంతాన్ని పాలించిన సురభి వంశస్తుల తొలి రాజభవనం కృష్ణానది ఒడ్డున చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది 1983లో శ్రీశైలం డ్యాం నిర్మాణంతో బ్యాక్ వాటర్ లో మునిగిపోయిన ఈ పూరవస్తు కోట వేసవికాలం నది నీటిమట్టం తగ్గాక కోట దర్శనమిస్తుంది ఇది జటప్రోలు గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో కృష్ణ నది ప్రాంతంలో శిథిలావస్థలో ఉన్న ఈ కోట ప్రహరీ మాత్రం ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉండటం నాటి శ్రమజీవుల కష్టాలకు ప్రతిభకు మచ్చుతునకలుగా దర్శనమిస్తున్నాయి.



### ఇది కోట చరిత్ర..

11వ శతాబ్దంలో కొల్లాపూర్ ప్రాంతానికి విచ్చేసిన సురభి రాజులు పాత జట ప్రోలును (జట ప్రోలు నీటి ముం పునకు గురైంది) కేంద్రంగా చేసుకొని పరిపాలన సాగిం చారు. అప్పటి రాజు మల్ల నాయుడు హ యంలో దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో అధు నాతన హంగులతో జటప్రోలు సంస్థాన రాజప్రసాదాన్ని నిర్మించారు కొంతకాలం తర్వాత కర్నూల్ ప్రాం తం నుంచి కోటపైకి తరచూ తురుష్కులు దాడులు చేస్తుండ డం సురభి రాజుల్లో కలవరం రేపింది. దీంతో మల్ల నాయుడు తర్వాత తరాలకు చెందిన రాజా బాగడుపూల రావు హయాంలో సంస్థానాన్ని పెంట్లవెల్లికి మార్చారు అదే సమయంలో మళ్ళీ జటప్రో లు కోటపైకి దాడి చేసిన తురుష్కులు హెూటల్ శిథిలం చేసి అందులోని సంపదను దోచుకెళ్లారు. పాత జటప్రోలు లోని హిందూ దేవాలయాలను కూల్చి అందులోని దేవత మూర్తుల విగ్రహాలను కూడా తురుష్కులు ధ్వంసం చేసి వెళ్లిపోయారు. నాటి నుంచి నేటి వరకు ఆ పురాతన కోటను ఎవ్వరు పట్టించుకోక పోవడంతో కోట రాను రాను పూర్తి శిథిలావస్థకు చేరిపోయింది తురుష్కులు దాడులు తగ్గాక మళ్ళీ సురభి రాజులు పెంట్ల వెల్లి వదిలి జటప్రోలు తో పాటు ఏలూరు గ్రామాల్లో తమ సంస్థానాలను ఏర్పాటు చేశారు.





### చివరికి కొల్లాపూర్‌కు తమ సంస్థాన కేంద్రాన్ని మార్చారు ఆహ్లాదకరం కోట ప్రాంతం..

ప్రస్తుతం నదిలో నీటిమట్టం తక్కువగా ఉండటంతో పూర్తిగా తేలిన పురాతన కోట ప్రాంతం ఆహ్లాదకరంగా, ప్రకృతి రమణీయంగా ఉంటుంది కోట గోడలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నప్పటికీ కోటా లోపల మాత్రం అంతా పూర్తిగా శిథిలమైపోయి ఉంది కోట లోపల గుప్తనిధుల కోసం వేసవి కాలం వచ్చిందంటే చాలు వేటగాళ్లు రేయింబవళ్లు ఇక్కడే బసచేసి తవ్వకాలు సాగించడంలో అక్కడక్కడ భారీ స్థాయిలో గోతులు ఏర్పడ్డాయి. కోటకు సమీపంలో 400 వందల ఏళ్ల క్రితం నిర్మించిన ధర్వేశ్ ఖాద్రి దర్గా 40 సంవత్సరాలుగా కృష్ణా నదిలో మునిగి తేలుతూ ఉన్న ఇప్పటికీ చెక్కు చదరకపోవడం విశేషం దర్గాను దర్శించుకునేందుకు వేసవిలో ప్రతినిత్యం భక్తులు వస్తుంటారు. ఇంతటి చారిత్రక కట్టడాలున్న ఈ ప్రాంతాన్ని వేసవికాలంలో పర్యటక ప్రాంతంగా మారిస్తే బాగుంటుందని ప్రస్తుత జటప్రోలు గ్రామస్తులతో పాటు పలువురు చరిత్ర పై ఆసక్తి కలిగిన వారు అభిప్రాయపడుతున్నారు. 11వ శతాబ్దంలో కొల్లాపూర్ ప్రాంతానికి విచ్చి సురభి రాజులు పాత జటప్రోలు కేంద్రంగా చేసుకొని పరిపాలన సాగించారు. ప్రస్తుతం ఈ ప్రాంతం నీటి ముంపునకు గురైంది 1983లో శ్రీశైలం డ్యాం నిర్మాణంతో కృష్ణ బ్యాక్ వాటర్ లో మునిగిపోయిన ఈ పురాతన కోట వేసవికాలం నీటిమట్టం తగ్గాక మళ్ళీ దర్శనమిస్తుంది. పురావస్తు శాఖ ఆధ్వర్యంలో నీట మునిగిన కళా ఖండాలు, శిల్ప సంపదను 21 ఆలయాలను కోట ముఖద్వారం కలిగిన దేవాలయాలను ప్రస్తుత జటప్రోలు గ్రామంలో భద్రపరిచారు ఈ ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని చరిత్ర ప్రేమికులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా దుంకుడు శ్రీనివాస్ ఎన్నిక

**పాలమూరు మేజర్ న్యూస్ :** మున్నూరు కాపు ఉద్యోగులు విశ్రాంతి ఉద్యోగుల సంఘం 2024 నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా దుంకుడు శ్రీనివాస్ ఎన్నిక. కోరమోని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో జరిగిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు సమీర్ కుమార్ పటేల్, గౌరవ అధ్యక్షులు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల సత్యనారాయణ , రాష్ట్ర బాధ్యులు ఏనుముల రాజు, ఆకుల వెంకట్రావు, శ్రీపతి బాపురావు, గౌరవ అధ్యక్షులు బుక్క శ్రీనివాస్, కోశాధికారి కొత్తపల్లి సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి,పాశంగోపాల్ పాల్గొన్నారు.








## రైస్ మిల్లర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం

**- నూతన జిల్లా అధ్యక్షుడు సోలీపూర్ శేఖర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ**

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో రైస్ మిల్లర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లాలోని రైస్ మిల్లర్స్ అందరికీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వానికి రైస్ మిల్లర్లకు అందుబాటులో ఉండి తమ వంతుగా సేవలందిస్తామని వారు పేర్కొన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.



## కౌకుంట్లలో బొడ్రాయి దేవతల వార్షికోత్సవ పూజా కార్యక్రమం

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా బొడ్రాయి పెద్దమ్మ, కోట మైసమ్మ ,కట్రెమ్మ దేవతల, ద్వితీయ వార్షికోత్సవ పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజ అనంతరం మహాగణపతి పూజ, దేవత ఆరాధన, విశేష అభిషేకాలు మరియు ప్రతి మహిళ ఇంటి నుండి నిండు బిందె నీళ్లతో బొడ్రాయికి సమర్పించారు. గ్రామంలో జరిగే ప్రధాన దేవతల పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఎంపీటీసీ కిష్టన్న, వైస్ ఎంపిపి తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి, జెడ్పిటిసి అన్నపూర్ణ శ్రీకాంత్, ప్రముఖ సామాజిక వేత్త కావాలి పవన్ కుమార్ యాదవ్, ఆనంద్ రెడ్డి, యెల్మే సత్తన్న, మరియు గ్రామ పెద్దలు ,మహిళలు, యువకులు, చెన్నకేశవ భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## రైస్ మిలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డికి ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఖిల్లాఘణపురం మండల పరిధిలోని సోలిపూర్ గ్రామంలోని సింధు ఇండస్ట్రీస్ రైస్ మిల్ లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన తీనేటి శేఖర్ రెడ్డిని ఆదివారం లారీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీమన్న శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భీమన్న మాట్లాడుతూ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా తీనేటి శేఖర్ రెడ్డిని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపిక కావడం హర్షణీయమని ఆయన అన్నారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు ఖలీల్, అంజి, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ జారీ



**నవాబ్ పేట మేజర్ న్యూస్..** మండల కేంద్రము లోని నూతన బస్టాండ్ ముందు ఓ ప్రైవేట్ భవనంలో నెల రోజుల పాటు మహిళలకు ఎకల్ గ్రామోత్సవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషను శిక్షణ పొందిన వారికి శిక్షణ సర్టిఫికెట్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర ఇంచార్జి వినయ్ పాండె రాజెందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలు స్వయం ఉపాధి కోర్సులు చేసి ఆర్థిక పరమైన పనులు చేస్తూ కుటుంబ పోషణకు మరింత దోహదపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శేఖరయ్య రామకృష్ణ కొల్లి నర్సింహులు కోట్ల రాజేష్ శిక్షకులు అరుణ రవి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ కు ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ ను జిల్లా రైస్ మిల్లర్స్ సంఘం సభ్యులు ఆదివారం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. శనివారం రాత్రి వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంవైఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో విశ్వనాథం వెంకటరమణను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వనపర్తి జిల్లాలో రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తమపై నమ్మకం ఉంచి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న సభ్యులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సన్మానించిన వారిలో బచ్చు వెంకటరమణ , విశ్వనాథం రవితేజ, నరసింహ గౌడ్, తదితరులు ఉన్నారు.

# శ్రీధర్ రెడ్డి హత్య నాకు ఎలాంటి సంబంధం లేదు

### - మాజీ ఎమ్మెల్యే కు కమిషన్ ఏజెంట్ గా పనిచేసిన శ్రీధర్ రెడ్డి
### - నా పై రాజకీయంగా ఎదురుకోలేక శవరాజకీయలు చేస్తున్న భీరం
### - నిజం నిర్ధన అయితే చిన్నంబావి చెట్టుకు ఉరివేసునుకుంటా మీరు సిద్ధమేన
### - మాజీ ఎమ్మెల్యే భీరం కు శ్రీధర్ రెడ్డికి ఆర్థిక లావాదేవీలు కుదరకనే హత్యా యత్నం
### - మాజీ జడ్పీటీసీ కృష్ణప్రసాద్ యాదవ్



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** గురువారం రోజు జరిగిన బిఆర్ఎస్ లీడర్ శ్రీధర్ రెడ్డి హత్యకు నాకు ఎలాంటి సంబంధం లేదని మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్. ఆదివారం చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. శ్రీధర్ రెడ్డి హత్య పై పోలీస్ దర్యాప్తుల్లో నిజా నిజాలు కేసు దర్యాప్తు జరుగుతున్న అయినప్పటికీ జూపల్లి కృష్ణారావు పై నిందలు వేయడం సరైన విధానం కాదన్నారు. పోలీసు దర్యాప్తుల్లో తానే హత్య చేసినట్లు రుజువైతే చిన్నం బావి చౌరస్తాలో చెట్టుకు ఉరితీయాలి అన్నారు. లేదంటే నాపై తప్పుడు ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చెట్టుకు ఉరేసుకుంటాడని ప్రశ్నించాడు. మృతి చెందిన శ్రీధర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి కమిషన్ ఏజెంటుగా పని చేశాడని వారి మధ్యన హర్థిక లావాదేవీలు కుదరకనే మాజీ ఎమ్మెల్యేనే హత్య చేయించి ఉంటాడని ఆరోపించారు. పోలీసులు పూర్తి విచారణ జరిపి నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలి అన్నారు. అదేవిధంగా మా నాయకుడు జూపల్లి కృష్ణారావు హత్య రాజకీయాలు నేర్పలేదని గ్రామాల అభివృద్ధి సంక్షేమ పథకాల పునరుద్ధీకరణ కార్యమలపైనే పక్షపాత లేని ధోరణిలోనే పనిచేయాలని అన్నారు ఈలాంటి శవరాజకీయలు బిఆర్ఎస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యని నిజం నిరూపణ కనిదే ఒక వ్యక్తిపై నిందమోపడం తగదని మాజీ జడ్పీటీసీ కృష్ణ పరసాద్ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచులు బీచుపల్లి యాదవ్, రంజిత్ , తేజారెడ్డి, వడ్డేమాన్ బిచ్చన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాలోగన్నారు

## వడ్డేమాన్ రాజేంద్రను సన్మానించిన గ్రామస్తులు





**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్ :** మండలపరిధిలోని చిన్న వడ్డేమాన్ గ్రామనికి చెందిన వడ్డేమాన్ రాజేంద్రకు వాండర్ బుక్ఆఫ్ రికార్డ్ గ్రహితగా సర్టిఫికెట్‌ను పొందినందుకు వడ్డేమాన్ గ్రామములోని ఎంబీ మిస్పచర్చి పాస్టర్ సంఘ సభ్యులు అదేవిధంగా గ్రామ యువకులు అందరు కలిసి వడ్డేమాన్ రాజేంద్రకు శాలువాతో కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం పాస్టర్ పరంజ్యోతి,సంఘ పెద్దలు ప్రభాకర్ దావీదు పౌల్, సుధాకర్‌లతో పాటు గ్రామ యువకులు ఏ.చంద్రన్న ఆటో వెంకటేష్ పి నాగరాజు, సిరాజు, బెజిని శ్రీను, రాంబాబు, డోలు నాగరాజు లు పాల్గొన్నారు

## అందరి అభ్యున్నతికి చండీ హెూమం



**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఐదో వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం ఈదమ్మ దేవాలయం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య మహా చండీ హెూమం నిర్వహించడం జరిగింది. ఆలయంలో కొలువై ఉన్న ఈదమ్మ అమ్మవారు అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఆలయ కమిటీ అధ్యక్షులు ఎడ్ల శంకర్ గ్రామ పెద్దలు కూచూరి శ్రీనివాసరెడ్డి. అల్వాల్ రెడ్డి బాల్ రెడ్డి రాజేశ్వర్ వెంకటరెడ్డి మహమ్మద్ గౌస్. ప్రదీప్ రెడ్డి గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● నాటి గురువులతో పూర్వ విద్యార్థులు

మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (మే 26)ః మోమిన్ పేట్ మండల పరిధిలోని మేకవనం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1999-2000 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతీతిగ మేకవనంపల్లి పిఎసి యస్ ఛైర్మన్ మరియు డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి హజరై మాట్లాడుతూ 25 సంవత్సరాల తరువాత 10 వ తరగతి చదివిన విద్యార్థులు కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి గొప్ప స్తాయిలో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. ఉపాధ్యాయులు 25 సంవత్సరాల తరువాత తమను పిలించి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందనారు. ప్రతి విద్యార్థి పట్టుదల, క్రమశిక్షణతో పేద విద్యార్థులకు విద్యాబోధన అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఇదే విధంగా గత సంవత్సరాలుగా చదువుకున్న విద్యార్జులందరికీ తమవంతుగా గురువులను గౌరవించి కృతజ్ఞాభివందనములు తెలియజేసే బాధ్యత ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో. ఎచ్ ఎం మాదవరెడ, బ్రహ్మం, సత్యనారాయణ రెడ్డి, రాజప్ప, ప్రభాకర్, బలవంత్ రెడ్డి, సూదాకర్ రెడ్డి, వేణుమాధవ్, నర్సింలు, సుదరాణి, సుకన్య, రుక్మరెడ్డి, శీను, అంనతయ్య, ఖదీర్, సతీష్, విఠల్, వెంకటేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# సిఈఐఆర్ పోర్టల్ అప్లికేషన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 26) : ఆధునిక సాంకేతి పరిజ్ఞానం ద్వార ఏర్పాటు చేసిన సిఈఐఆర్ పోర్టల్‌ను సెల్‌ఫోన్ బాదితులు ఉపయోగించు కోవాలని తలకొండపల్లి ఎస్సై ఎ శ్రీకాంత్ తెలిపారు. తలకొండపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ సహాయం ద్వారా కనుగొని ఆదివారం బాధితుడికి సెల్ ఫోన్‌ను అప్పగించారు. తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ వివరాల ప్రకారం అమన్‌గల్లు పట్టణానికి చెందిన మహేష్ గత కొన్ని రోజుల క్రితం మల్లప్ప గుట్ట జాతరకు వచ్చి తిరిగి ఆమన్‌గల్లుకు వెళుతుండగా మార్గం మధ్యలో సెల్ ఫోన్ పోయింది. సెల్ఫోన్ పోగొట్టుకుని మహేష్ తలకొండపల్లి పోలీసుల సహకారంతో సీఈఐఆర్ పోర్టల్లో దరఖాస్తు చేయగా తలకొండపల్లి కానిస్టేబుల్ జాషువా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ఫోన్ను స్వాధీనం చేసుకుని మహేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ జాషువాను ఎస్సై శ్రీకాంత్ అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలు ఎస్సై ఎ శ్రీకాంత్ మాట్లాడు తూ ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ చోరీకి గురైనా, పోయినా www.ceir.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి పూర్తి వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో పొందుపరచినట్లైతే మీరు పోగొట్టుకున్న సెల్ ఫోను కనుగొనడానికి వీలుగా ఉటందన్నారు. ప్రతి ఒక్కరు సిఈఐఆర్ అప్లికేషన్ను ఉపయోగించుకోవాలని ఎస్సై శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జాషువా, మహేష్, గఫార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


మహేష్‌కు సెల్ ఫోన్‌ను అప్పగిస్తున్న కానిస్టేబుల్ జాషువా

# క్లీన్ ప్రెస్ డ్రై క్లీన్ షాప్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు



మణికొండ, మేజర్ న్యూస్ (మే 26)ః మణికొండ మున్సిపల్‌లోని పరిధిలోని భాగ్యలక్ష్మి కాలనీ మరియు ఓయు కాలనీ పరిధిలో క్లీన్ ప్రెస్ డ్రై క్లీన్ నూతనంగా ఏర్పాటుచేయగా ముఖ్యఅతిధిగా దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డ్రైక్లీన్ యజమానులు విశాల్‌కుమార్, భరత్, సందీప్, రాజుతో పాటు మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, మాజీ ఎంపిటీసి ఎమ్. రాఘవరెడ్డి, కో అప్షన్ మెంబర్ జె.సిద్దప్ప మరియు యువ మోర్చా నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.



# మల్లాపూర్‌లో పిడుగుపాటు

## పెంట్ హౌస్ ధ్వంసం



బాలాపూర్ మేజర్ న్యూస్ (మే 26): మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14 వ డివిజన్ మల్లాపూర్ గ్రామంలో బొడ్రాయి సమీపంలో ఉన్న కుక్కల దశరథ్ గృహానికి పెంట్ హౌస్ పైన ఒకేసారి పెద్ద శబ్దం రావడంతో ఏం జరిగిందని ఇంటి యజమాని పైకి వెళ్లి చూడగా బిల్డింగ్ మూడో ఫ్లోర్ ముందు భాగం చివరి భాగం మొత్తం ధ్వంసమైనది అని తెలుసుకున్నారు. కింద ఇటుక పెల్లిళ్లు కూలి ఉండగా పిడుగు పడిందని నిర్ధారించుకున్న ఇంటి యజమాని దశరథ్. అదృష్ట శాతం ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు.



# అలోక పాఠశాలను ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్


పాఠశాలను ప్రారంభిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే 26)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని సాకేత్ నగర్ లో అలోక పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ మేరకు ముఖ్య అతిథులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్, వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుసుధాకర్ రెడ్డి, యువ నాయకులు వెంకట్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం సతీష్, ప్రిన్సిపల్ గీతా జోషి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 26)ః కార్యకర్తల కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త పగడాల భీమయ్య మృతి చెందడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్యకర్తల కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్ఫోద్దిన్, పార్టీ నాయకులు బాలయ్య, జిల్లాల పెంటయ్య, చిట్యాల రాములు, జిల్లాల చంద్రయ్య, గుండా బాలకృష్ణ, చిట్యాల చంద్రయ్య, వేముల రాములు, సోషల్ మీడియా ఇంఛార్జి భీమ్ భాస్కర్, నాయకులు చిన్న పులింగ వెంకటేష్, పడగల వెంకటయ్య, కారోబార్ యాదయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలుల భీభత్సం....

## చెట్టు మీద పడి ఇద్దరు వ్యక్తులు దుర్మరణం


మృతుడు నాగిరెడ్డి రాంరెడ్డి


మృతుడు దనుంజయ

కీసర,మేజర్ న్యూస్(26):ఆదివారం సాయంత్రం భారీ ఈదురు గాలులకు చెట్టు విరిగిపడిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన దుర్ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే యాదాద్రి - భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలానికి చెందిన నాగిరెడ్డి రాంరెడ్డి ( 60 ), ధనుంజయ (44) ఇద్దరు కలిసి బొమ్మలరామారం నుంచి కీసర మీదుగా షామీర్పేటకు వెళ్తున్నారు.ఈ సమయంలో భారీ ఈదురు గాలులు, వర్షం పడుతుండడంతో తిమ్మాయిపల్లి సమీపంలో రోడ్డు ప్రక్కన ఉన్న భారీ వృక్షం కూలీ ద్విచక్ర వాహనంపై పడింది. ద్విచక్ర వాహనం పైన ఉన్న నాగిరెడ్డి రామిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, ధనుంజయకు తీవ్ర గాయాలు అయ్యాయి. 108 వాహనంలో ధనుంజయను నగరంలోని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ధనుంజయ మృతి చెందాడు. ఈ మేరకు కీసర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఈనెల 30వరకు బోయపల్లి రైల్వే గేట్ మూసివేత

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్ :** రైల్వే ట్రాక్ మరమ్మత్తుల కారణంగా ఈనెల 25వ తేది నుండి 30 వరకు జిల్లా కేంద్రంలోని బోయపల్లి రైల్వే గేట్ లెవల్ క్రాసింగ్ గేట్ నెం.59 ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు దక్షిణమధ్య రైల్వే అధికారులు తెలిపారు. ఈ గేట్ గుండా వేళ్లే వాహనాలను దారి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని వారు ఆర్టీసీ అధికారులకు, పోలీస్ అధికారులకు, లేఖ రాశారు. ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాలను టిటిగుట్ట గేట్ నెం.60 లేదా రైల్వే ఫ్లై వోవర్ మీదుగా దారి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎల్‌ఓసి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండల కేంద్రానికి చెందిన జానకమ్మకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ.75వేల ఎల్‌ఓసి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, ఎంపీపీ విజయ్ పాల్గొన్నారు.

## సూర్య వార్త కు స్పందించి ఎంసీబీ ఏర్పాటు

**నవాబ్ పేట మేజర్ న్యూస్..** పంచాయతీ విద్యుత్ మీటర్లకు ఎంసీబీ ఏర్పాటు చేయాలి అని తీగలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నెత్తి కొప్పుల ఆశన్న శుక్రవారం సూర్య దినపత్రిక కు సమాచారం ఇచ్చారు.దీనిపై వచ్చిన వార్త కు పంచాయతీ కార్యదర్శి ఆ విద్యుత్ స్తంభానికి ఎంసీబీ ఏర్పాటు చేసి తమ భాధ్యతలను సమర్ధవంతంగా నిరూపించారు. ఈ సందర్భంగా ఆశన్న మాట్లాడుతూ తాను భాధ్యతగల పౌరుడినని సమస్యలపై స్పందించిన అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


సూర్య
25 May 2024 - Page 6
పంచాయతీ విద్యుత్ మీటర్లకు ఎంసీబీ ఏర్పాటు చేయాలి



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** .నేడు విద్యుత్ సరఫరాలో 132 %ఖఎ% మరికల్ ఉప కేంద్రాలలో అత్యవసర మరమ్మతుల కారణంగా 27-05-2024 సోమవారం రోజున ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు 33/ /11 %ఖఎ% దేవరకద్ర, గోపన్ పల్లి , నాగారం మరియు బస్వాయిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండ దు. కావున ప్రజలు, వినియోగదారులు, వ్యాపారస్తులు, సహకరించగలరని దేవరకద్ర మండల ఏయ్ సతయ్య కోరారు.

## మెరిట్ స్కాలర్ షిప్ కు తీలేరు పాఠశాల విద్యార్థిని ఎంపిక



**మరికల్ మేజర్ న్యూస్:** నారాయణ పేట జిల్లా విద్యాశాఖ సమాచారం మేరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు యంపీయూఎస్ తీలేరు పాఠశాల విద్యార్థి బుజ్జమ్మ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం 12000 రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాలు నగదును అందజేస్తుందన్నారు. బుజ్జమ్మ ఎంపికైనందుకు పాఠశాల తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులకు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థి బుజ్జమ్మ భవిష్యత్తులో ఇంకా మరెన్నో పథకాలు సాధించి తల్లిదండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరారు.

# కొత్త క్రిమినల్ చట్టాలపై పోలీస్ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలి

## - జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి





**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:** దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం 2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయని, జిల్లాలోని పోలీసు సిబ్బంది కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పేర్కొన్నారు. ఆదివారం జిల్లాలోని పోలీస్ సిబ్బందికి నూతన క్రిమినల్ చట్టాలపై వారం రోజుల పాటు నిర్వహించే అవగాహన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఈ మూడు చట్టాలు భారత శిక్షాస్మృతి ఐపీసీ 1860, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 లను రీప్లేస్ చేయనున్నాయన్నారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం ,వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష వేయడం కంటే బాధితులకు న్యాయం అందించడం పైనే దృష్టి పెడతాయన్నారు. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ ,న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా అందరికీ న్యాయం అందించడం పై దృష్టి సారించనున్నాయన్నారు. ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21, 2023న పార్లమెంట్ ఆమోదం లభించిందని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 25, 2023న సమ్మతిని ఇవ్వడం జరిగిందన్నారు. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణ ,విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని ఎస్పీ వివరించారు. క్రిమినల్ చట్టాలు మారుతున్న కాలానికి, అవసరాలకు అనుగుణంగా నవీకరించబడ్డాయని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం , చుట్టూ జరుగుతున్న నేరాల గురించి ఎస్పీ క్లుప్తంగా అందరికీ వివరించారు. తాజా గా సవరించిన చట్టాలను అమల్లోకి తీసుకురావడం ప్రభుత్వం చేసిన మంచి పరిణామమని ఎస్పీ అన్నారు. కొత్త చట్టాలలో పేర్కొన్న కమ్యూనిటీ సర్విస్ శిక్షలు మనకు ఇంతకు ముందు పూర్తిగా తెలియనివి అని, కొత్త చట్టాల వర్తింపు ,నేరాలు ,దానికి సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసు శాఖకు చెందిన డిస్పీ నుండి కానిస్టేబుల్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎస్సై వెంకటస్వామి , ఏఎస్ఐ భాష శిక్షణ ఇవ్వనున్నారని ఆమె తెలిపారు.

# విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు తప్పనిసరి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** లైసెన్స్‌ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి నీతి రెడ్డి సూచించారు. ఆదివారం వట్టెం వెలుగొండ గ్రామాల్లో విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైతన్నలు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలోరసీదు తీసుకొని విత్త నకంపెనీ, లాట్నెంబర్, గడువు తేదీ, డీలర్ సంత కంవంటి వివరాలను విధిగా సరిచూసుకోవాలని పేర్కొన్నారు. లూజువిత్తనాలు, పగిలిన ప్యా కెట్లు, డబ్బాలవిత్తనాలు కొనుగోలు చేయకూడదన్నారు. విత్తనప్యాకెట్,సంచి, డబ్బాలపై సీల్ ఉన్నదా లేదా అని సరిచూసుకోవాలని ప్యాకెట్లపై జీఈపీఏసీ అప్రూవల్నెంబర్, తేదీ తదితర సమాచారంతో మనప్రాంతంలోని సాగుకు అనువైనదో కాదో సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదులను జాగ్రత్తగా దాచుకోవాలని చెప్పారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా విక్రయిస్తే సమాచారాన్ని వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఊడిపడుతున్నా పెచ్చులు



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పై కప్పు నుండి పెచ్చులు ఉడి పడుతున్నాయి. నాణ్యత లోపించి పైకప్పు నుండి పెచ్చులు ఊడతూ ఇనుప కడ్డీలు కనిపిస్తున్నాయి. పిల్లర్లలు, పైకప్పు బీటలు వారి ఉండడంతో ఆసుపత్రికి వచ్చేనా పేషెంట్లు ఆస్పత్రి భవనం ఎప్పుడు ఏం జరుగుతుందో ఎప్పుడు పెచ్చులు ఉడి పడుతయోనని ఆస్పత్రికి వచ్చినా వారు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని భయాందోళనకు గురవుతున్నారు. మరమత్తులు చేయడానికి కోట్ల కొద్ది బడ్జెట్ వచ్చిన అభివృద్ధి శూన్యం అని అవేదన వ్యక్తం చేస్తున్నారు, అధికారులు మరమ్మత్తు చర్యలు తీసుకొని బిల్డింగ్ నాణ్యతను లోపాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లు వారి బంధువులు కోరుతున్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పెదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456